నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం | 02 సెప్టెంబర్ 2024 | పేజీలు 8

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను
# సద్వినియోగం చేసుకోండి
### కమిషనర్ సూర్యతేజ




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీఆర్‌జీఎస్) కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ సూర్య తేజ ఆకాంక్షించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కమిషనర్‌ను నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమీషనర్ తెలిపారు.

## జోరుగా అక్రమ మట్టి తరలింపు

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని చౌక చర్ల గ్రామ సమీపంలో ఉన్న పైడేరు కాలువ నుంచి కొందరు ట్రాక్టర్ల సహాయంతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. కాలువలో జేసీబీ సహాయంతో మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించి మట్టిని విక్రయిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. పైడేరు కాలువలో మట్టి తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేనప్పటికీ, స్థానికంగా కొందరు అధికార పార్టీ నాయకులు మట్టిని తవ్వి తరలిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న మట్టిని అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## మెట్ట ప్రాంత ప్రజల దాహార్తి తీర్చే వరప్రదాయిని
# వీపీఆర్ అమృత ధార



### బ్రాహ్మణపల్లిలో వీపీఆర్ అమృత ధార మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

మెట్టప్రాంత ప్రజల దాహార్తి తీర్చే వరప్రసాదిని వీపీఆర్ అమృత ధార అని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ అమృత ధార పేరుతో నిర్మిం చిన రెండు మినరల్ వాటర్ ప్లాంట్లను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి ఆనం ప్రారంభించారు. బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీలో ఒక వాటర్‌ప్లాంట్, మెయిన్ గ్రామంలో మరో వాటర్ ప్లాంట్‌ను మంత్రి, ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలనే గొప్ప హృదయం ఉన్న వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని ఆయన సేవా భావాన్ని కొనియాడారు. పేదలకు మంచి చేయాలని ఉద్దేశంతోనే అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని చెప్పారు. మెట్ట ప్రాంతాల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు వీపీఆర్ ఫౌండేషన్ పేరుతో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారని చెప్పారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజల తాగునీటి ఇబ్బందులు తీర్చాలనే లక్ష్యంతోనే సేవా భావంతో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 2017లోనే ఉదయగిరిలో ఆర్వో ప్లాంట్లను ప్రారంభించామన్నారు. ఈ ప్రాంతాల్లో ఫ్లోరోసిస్ సమస్య ఎక్కువగా ఉండటంతో వాటర్ ప్లాంట్లను సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తొలుత వాటర్‌ప్లాంట్లను ప్రారంభించి మహిళల కు మంచినీటిని అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## నేడు దివంగత వైఎస్ఆర్ వర్ధంతి



ప్రజల కష్టాలు కడతేర్చి.. జనం గుండెల్లో నిలిచి.. అభివృద్ధి - సంక్షేమం రెండుకళ్లుగా పాలించి, రేపటి తరాల ఉన్నతి కోసం అహర్నిశలూ పని చేసిన దార్శనికుడు దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి.. ఇవే మా జోహర్లు..

- నెల్లూరు, మేజర్‌న్యూస్ :


## నెల్లూరు జిల్లాకే మర్రిపాడు
# తలమానికంగా తీర్చిదిద్దుతాం



మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి

లోపల పేజీలో

## ఎమ్మెల్యే కోటంరెడ్డిని కలిసిన
# వైసీపీ కార్పొరేటర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతోంది. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు పలువురికి కోటంరెడ్డి సోదరులు పచ్చ జెండా ఊపడంతో ఆదివారం సాయంత్రం 41వ డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, వైసీపీ డివిజన్ ఇంచార్జ్ కువాకల్లు బాబ్జి తదితరులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు వారు సంసిద్ధత వ్యక్తం చేశారు. డివిజన్లో మరింత కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వారికి సూచించారు.

లోపల పేజీలో

## అశేష జనప్రవాహం మధ్య సాగిన
# తుమ్మలపెంట పాదయాత్ర



- ఒక్క పిలుపుతో అధిక సంఖ్యలో తరలివచ్చిన టీడీపీ శ్రేణులు
- ఇది కావలి రూరల్ ప్రాంత ప్రజలకు వరం : ఎమ్మెల్యే కావ్య

కావలి పట్టణంలో చల్లని ఆహ్లాదకరమైన వాతావరణంలో భారీగా తరలివచ్చిన జన సందోహం మధ్య పండుగ వాతావరణంలో కావలి తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం ఘనంగా నిర్వహించారు.

అశేష జనప్రవాహం మధ్యలో సాగిన

# తుమ్మలపెంట పాదయాత్ర



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో చల్లని ఆహ్లాదకరమైన వాతావరణంలో భారీగా తరలి వచ్చిన జన సందోహం మధ్య పండుగ వాతావరణంలో కావలి తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం ఘనంగా నిర్వహించారు. రూ.14.76 కోట్ల నేషనల్ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో ఆర్అండ్‌బి ఆధ్వర్యంలో ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. నిర్లక్ష్యానికి అంతిమయాత్ర అంటూ.. కావలి పట్టణం నుంచి తుమ్మలపెంట వరకు 9 కిలోమీటర్ల భారీ ర్యాలీతో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తన నియోజకవర్గ ప్రజలు వేల సంఖ్యలో టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 29 సంవత్సరాలు పూర్తి చేసుకొని 30వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగిందని, అలాంటి రోజున నిర్లక్ష్యానికి గురైన తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కావలి రూరల్ మండలంలో ఆదివారం పెద్ద పండుగ రోజు అని తెలిపారు. దేవుడు రోడ్డు శుభ్రం చేసి ధూళి మనపై పడకుండా స్వాగతం పలకడం శుభ పరిణామమని తెలిపారు. ఈ రోడ్డుపై ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గెలిచిన వెంటనే రోడ్డు పూర్తి చేస్తామని ఎన్నికల ముందు చెప్పడం జరిగిందని, ఆదివారం మహిళా మండల చేత శంకుస్థాపన చేయించడం జరిగిందన్నారు. రోడ్డు శంకుస్థాపనకు విచ్చేయమన్న ఒక్క పిలుపుతో నియోజకవర్గంలోనే మొత్తం నాయకులు, కార్యకర్తలు సంఘీభావంగా ఇక్కడికి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. రోడ్డు రవాణా నీటి సౌకర్యాలు ఉన్న ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. 2018లో నారా లోకేష్ ఈ గ్రామానికి వచ్చారని, అప్పుడే రోడ్డు వేసేందుకు అనుమతి ఇవ్వడం, నిధులు మంజూరు చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి జలగల మారి ఐదేళ్లు ప్రజల రక్తం తాగారని విమర్శించారు. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రతాపరెడ్డి కమీషన్లు అడిగారని, రోడ్డుకు అవసరమైన గ్రావెల్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని, కాంట్రాక్టులు భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. అదే కాంట్రాక్టర్ చేత ప్రస్తుతం ఈ తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం చేపిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 2న గాంధీ జయంతిన పాలెం-ఇసుకపల్లి రోడ్డు ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే దగదర్తి-బుచ్చి రోడ్డు నిర్మాణం కూడా త్వరలోనే చేపడుతున్నట్లు తెలిపారు. తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం డిసెంబర్ 31వ తేదీ లోపల పూర్తి చేసి నూతన సంవత్సర వేడుకలు ఆ రోడ్డుపై నిర్వహించుకునేలా చూస్తామని తెలిపారు. నేను కావలి పట్టణ వాసినని, ప్రజలతో ఉన్నానని, కావలిని కాపు కాస్తానని తెలిపారు. ప్రధాని మోడీ చేతుల మీదుగా జువ్వలదిన్నె షిప్పింగ్ ఆర్బర్ ప్రారంభమైందని, త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తారని, హార్బర్‌ను సందర్శిస్తారని, మత్స్యకారులకు అవసరమైన బోట్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఫిషింగ్ హార్బర్ వల్ల మత్స్యకారులు జీవితాల్లో వెలుగులు వస్తాయని, కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి కరప్షన్‌గా మార్చారని, నేను కనకపట్నంగా మారుస్తానని తెలిపారు. దామవరం ఎయిర్‌పోర్ట్, రామపట్నం పోర్టుతో కావలి పారిశ్రామిక క్యారిడార్‌గా మారిపోతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులు పూర్తిగా ముందే కావలిలో పరుగులు పెడుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్‌బీ అధికారులు, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట్రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, శ్రీనివాసులు రెడ్డి, రాజ్ కుమార్ చౌదరి, పోతుకుంటి అలేఖ్య, జనసేన కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ అలహరి సుధాకర్, కావలి నియోజకవర్గంలోని మండలాల టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉచిత నేత్ర శిబిరానికి స్పందన




**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన విడవలూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం జరిగిన ఉచిత నేత్రవైద్య శిబిరానికి స్పందన లభించింది. విడవలూరు కి చెందిన మనసేవ సంస్థ మరియు రెడ్ క్రాస్ సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో నెల్లూరుకు చెందిన పి.ఎల్ రావు వైద్యశాల డాక్టర్లు పాల్గొని ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా మనసేవ సంస్థ నిర్వాహకులు దేవల్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఈ శిబిరానికి మండలంలోని దాదాపు 170 మంది రోగులు హాజరయ్యారని, వారికి ఉచితంగా నేత్ర పరీక్షలు చేయడంతో పాటు మందులను అందజేశామన్నారు. వీరిలో 25 మందికి కంటి ఆపరేషన్ అవసరమైనట్లుగా గుర్తించామన్నారు. వీరులో 15 మందికి తొలి దశలో కంటి ఆపరేషన్ చేస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో వైద్యులు సతీష్, గిరీష్ కుమార్, నాగేశ్వరరావు, భార్గవి, ఆదిశేషమ్మ, పీఆర్ఓ శ్రీనివాసులు, టెక్నీషియన్ ప్రసాద్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోరుతూ..

## ఏపీటీఎఫ్ నిరసన ప్రదర్శన




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సీపీఎస్ ప్రవేశపెట్టిన సెప్టెంబర్ 1న నిరసన దినంగా పాటిస్తూ కావలి మండల రెవెన్యూ కార్యాలయం కార్యాలయం ఎదుట ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సీపీఎస్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వాలు ఉద్యోగుల జీవితాలకి గొడ్డలి పెట్టు అనే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలనుకున్న యూపీఎస్‌ను కూడా వెంటనే ఉపసంహరించుకొని ఓపీఎస్‌ను ప్రవేశపెట్టాలని ఏపిటిఎఫ్ డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ అధికార పత్రిక ఉపాధ్యాయ సంపాదక వర్గ సభ్యులు గురునాథ శర్మ మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దు చేయాలని, అదేవిధంగా ఓపీఎస్‌ను ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ గొబ్బిళ్ళ క్రిష్టయ్య, కటారి నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు రామారావు, రఘునాథ్ రెడ్డి, కావలి మండల అధ్యక్షులు రఘునాధరావు, ప్రధాన కార్యదర్శి బూచి మధుసూదన్ రావు, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్, కావలి పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జలదంకి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాయకులు రమణ కుమార్, జగన్, రత్నం, శివకుమార్ రెడ్డి, కందుకూరు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రస్తుతం అమలవుతున్న కొత్త పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ శాఖ జిల్లా అధ్యక్షులు దశరథరామయ్య మాట్లాడుతూ.. సెప్టెంబరు 1 తేది ప్రభుత్వ ఉద్యోగస్తుల జీవితాల్లో చీకటి రోజన్నారు. సీపీఎస్, జీపీఎస్, యూపీఎస్ పెన్షన్ విధానాలను రద్దు చేసి ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్) విధానాన్ని పునరుద్ధరించే వరకు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు. పెన్షన్ అనేది ఉద్యోగులకు వేసే భిక్ష కాదని.. అది ఉద్యోగుల హక్కు అన్నారు. అనంతరం ఆ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి హజరత్తయ్య మాట్లాడుతూ.. జీఓ నంబర్ 117ను వెంటనే రద్దు చేయాలన్నారు. అలాగే ఎంటీఎస్ టీచర్లను క్రమబద్ధీకరించాలన్నారు. పెన్షన్ విధానాల పట్ల ఒక్కో ప్రభుత్వం కొత్త కొత్త పేర్లు పెట్టి ఉద్యోగస్తుల జీవితాలతో ఆటలాడడం సరికాదన్నారు. అలాగే ఐఆర్‌ను వెంటనే అమలు చేయడంతో పాటు పీఅర్సీ కమిటీ ను నియమించాలన్నారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పెన్షన్ విధానాలను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాలను అమలు చేయకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధనరావు, సుభాన్, హజరత్, సుబ్బయ్య, నౌరాజ్, పొదలకూరు, చేజర్ల, కలువాయి, రాపూరు మండలాల ఏపీటిఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో మెగా రక్తదాన శిబిరం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అన్నవరం గ్రామంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా కావలి జనసేన అధ్య క్షులు సిద్దు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం జన్మదిన సందర్భంగా జలదంకి మండలంలోని అన్నవరం గ్రామంలో మెగా రక్తదాన శిబిరం మంచి కార్యక్ర మమన్నారు. రక్తదాన ఎంతో మందిని ఆదుకుం టుందని తెలిపారు. ఈ కార్యక్రమం మంచి ఆలో చన అని అన్నవరం జనసేన యూత్‌కు అభినం దనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరి ఎన్నో చేయాలని కోరారు. ఈ మెగా రక్తదాన కార్యక్రమం చక్రాలు సురేష్, పఠాన్ జమాల్ బాషా, పత్తి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సుమారు 50 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి, పూనూరు రామకృష్ణారెడ్డి, అల్లి శ్రీనివాసులు, చక్రాల వెంకటకృష్ణ, గ్రామ యూత్ మలిశెట్టి మనోహర, చక్రాలు సునీల్, మలిశెట్టి మౌళి పాల్గొన్నారు.

నేడు దివంగత సీఎం వైఎస్ఆర్ వర్ధంతి



**రాపూరు, మేజర్‌న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం గ్రామ గ్రామాన, అన్ని మండల కేంద్రాలలో ఘనంగా నివాళులర్పించి, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి పార్టీ నాయకులకు, సర్పంచులకు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు, పార్టీ అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు నేదురుమల్లి కార్యాలయం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. అదేవిధంగా మండల, గ్రామ స్థాయి నాయకులంతా రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను నూతన రంగులతో అలంకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపం

▶ విద్రోహదినంగా ఏపీటీఎఫ్ నిరసన




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సీపీఎస్ పెన్షన్ విధానం ఉద్యోగులపాలిట శాపమని ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. సిపిఎస్ అమలురోజుగా ఆదివారం విద్రోహదినంగా పాటిస్తూ ఆత్మకూరులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. వారంతా బ్యానర్లు, ప్లకార్డులు చేతబూని నల్లబ్యాడ్జిలు ధరించి నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా సురేంద్రరెడ్డి ప్రసంగిస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ విధానాలు ఆమోదయోగ్యం కాదన్నారు. ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానం అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్షన్ అనేది భిక్ష కాదని, ఉద్యోగి హక్కు అని, సాక్షాత్తు సుప్రీమ్ కోర్టు తీర్పు ఇచ్చినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలవంతంగా అమలు చేస్తున్న సిపిఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. దశాబ్దాలపాటు ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉంటూ ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక, ఆర్థిక భద్రత కల్గించేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలని, వారి జీవితాలను ఛిద్రం చేసేలాగా నిర్ణయాలు ఉండరాదని ఆయన పేర్కొన్నారు. దాదాపు 20సంవత్సరాలుగా పోరాటాల తరువాత ప్రభుత్వాలు కొంతమేరకు దిగివచ్చి జిపిఎస్, యుపిఎస్ పేర్లతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, ఇవి ఎంతమాత్రం ఉద్యోగులకు ఆమోదయోగ్యం కానేకాదని సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగులకు ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేనటువంటి పాత పెన్షన్ విధానం మాత్రమే అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 117జివోను రద్దుచేయాలని, ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయాలని, ప్రాధమిక విద్యారంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా బాధ్యులు ఆర్.రామసుబ్బారెడ్డి, సి.హెచ్.మల్లికార్జునరెడ్డి, ఎస్‌కె సంధానిబాషా, కె.పెంచలయ్య, పి.మల్లికార్జునరావు, జి.ప్రసాద్ రెడ్డి, ఎం.శ్రీనివాసులురెడ్డి, జి.రామిరెడ్డి, ఏ.వెంగయ్య, వై.రమణారెడ్డి, వైజి శివరామిరెడ్డి, ఎస్.శివరామిరెడ్డి, టి.సురేష్, ఎం.రత్నారెడ్డి, వై.హరికృష్ణ, నారాయణ, ఏ.పి.వెంకటరెడ్డి, అయ్యన్న, శ్రీహరి, మోహన్‌రెడ్డి, పి.మాల్యాద్రిరెడ్డి, కృష్ణారెడ్డి, దయాకర్, పెంచలయ్య, నరసారెడ్డి, రాఘవరెడ్డి, మదార్, రవి, ప్రభుదాస్, తిరుపతిరెడ్డి, ప్రభుకుమార్, రహీమ్, రహిమాన్, విజయకుమార్, వెంకటరమణ, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం విద్యుత్‌పట్ల తగు జాగ్రత్తలు పాటించాలి : ఈఈ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వర్షాకాలంలో విద్యుత్‌పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ఆత్మకూరు విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.జనార్ధన్ కోరారు. ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. తడిసిన విద్యుత్ స్థంభాలను ముట్టుకోరాదని, తడిసిన చేతులతో స్టార్టర్లుకానీ, మోటర్లు కానీ ముట్టుకోరాదని, విద్యుత్ లైన్‌కు తగులుతున్న చెట్లను తాకరాదని, విద్యుత్‌లైన్‌కు చెట్ల కొమ్మలు తగులుతుంటే సంబంధిత అధికారికి తెలియజేయాలని, పార్కులు, స్టేడియంలలో విద్యుత్ స్థంభాలను ముట్టుకోరాదని, ఇళ్ళలోని స్విచ్‌బోర్డులను తడిసిన చేతులతో తాకరాదని, చిన్నపిల్లలను విద్యుత్ వస్తువుల వద్దకు రానివ్వరాదని, కార్టర్లలో ఉతికిన దుస్తులను ఇనుపతీగలపై ఆరబెట్టరాదని, తాలిదుమారం, వర్షంవలన తెగిన విద్యుత్‌తీగలను మట్టుకోరాదని, ఇళ్ళలోని వాటర్‌హీటర్‌యొక్క స్విచ్ ఆపుచేసి ప్లగ్ తీసినతరువాతనే నీళ్ళుపెట్టిన వస్తువును తగలాలని, ఉరుములు, మెరుపులుతో వర్షం కురిసేసమయంలో డిష్‌కనెక్షన్లు తీసేవేయాలని ఆయన సూచించారు. వర్షం కురిసేసమయంలో టిడి, ఫ్రిజ్, కంప్యూటర్‌ల స్విచ్‌లను ఆపివేయాలని, లేకుంటే విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. విద్యుత్‌లైన్ క్రింద సెల్‌ఫోన్ మాట్లాడరాదని, ఇంట్లోకి వచ్చే విద్యుత్‌వైరు ఏదేని డ్యామేజి ఉంటే వెంటనే సంబంధిత అధికారి, జెఎల్‌ఎం, ఏఎల్‌ఎం, ఎల్‌ఎం లేదా ఏఇ దృష్టికి తీసుకెళ్ళాలని ఈఈ జనార్ధన్ కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పరిస్థితి విషమం

- బైక్‌ను ఢీకొన్న వాకాడు డిపో ఆర్టీసీ బస్సు
- డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమంటున్న స్థానికులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. సాయంత్రం నెల్లూరు- ముత్తుకూరు రోడ్డు మార్గంలో లింగాయపాలెం రోడ్డు సమీపాన మలుపు వద్ద ప్రమాదం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు నగరం నుంచి ముత్తుకూరు వైపు వాకాడు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వస్తూ ఉంది. అదే సమయంలో ముత్తుకూరు నుంచి ద్విచక్ర వాహనంపై మదన్, మురుగన్ అనే వ్యక్తులు నెల్లూరు వైపు వెళ్తున్నారు. ఈ రోడ్డు మార్గంలో మలుపు వద్ద ఈ సంఘటన జరిగింది. వేగంగా వస్తున్న ఆర్టిసి బస్సు బలంగా ఢీకొన్నది. దీంతో సంఘటన స్థలంలోనే ఇరువురు క్షతగాత్రులైనారు. ఇద్దరు తలలకు బలమైన గాయాలు తగిలి తీవ్రంగా రక్త స్రావం కావడం జరిగింది. ఈ నేపథ్యంలో స్థానికులు 108 కు సమాచారం అందించారు. సిబ్బంది అక్కడ చేరుకొని గాయపడిన వాళ్ళని అంబులెన్స్ లో జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. ఇద్దరు పరిస్థితి విషమంగా ఉందని అక్కడ వైద్యులు నిర్ధారించారు. చెన్నైకి తీసుకువెళ్లాలని వైద్యులు చెప్పగా గాయపడిన వారి కుటుంబ సభ్యులు కన్నీళ్లు పెట్టుకున్నారు. అధికారుల కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు.

# పౌష్టికాహార వారోత్సవాలను ముమ్మరంగా నిర్వహించాలి : సీడీపీఓ పి.సునీలత



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఆత్మకూరు అర్బన్, రూరల్, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల్లో పౌష్టికాహార మాసోత్సవాలను ఈనెల 1వ తేదీ నుండి 30వతేదీ వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ముమ్మరంగా నిర్వహించాలని స్థానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత కోరారు. మహిళలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహార ఆవశ్యతక, ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించేందుకు ఈనెలరోజులపాటు అవగాహనా ర్యాలీలు, సదస్సులు నిర్వహించాలని, అందరికీ అవగాహన పెంపొందించి చైతన్యపరచాలని సునీలత కోరారు. ప్రాజెక్టు పరిధిలోని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు తమ సెక్టారు పరిధిలో పర్యవేక్షించి అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని సిడిపివో సూచించారు.

# మండలంలో 94శాతం పెన్షన్లపంపిణీ : ఎండీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో శనివారం ఎన్టీయార్ భరోసా పెన్షన్లు 94శాతంమందికి పంపిణీ జరిగిందని స్థానిక ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. 1వతేదీ ఆదివారం కావడంతో పెన్షన్ల పంపిణీ శనివారమే నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయించిన విషయం విధితమే. కాగా శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో సచివాలయ సిబ్బంది పెన్షన్లు పంపిణీ చేస్తుండగా ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు పాల్గొనగా ఎండివో ఐజాక్ ప్రవీణ్ పలుగ్రామాల్లో పంపిణీని పర్యవేక్షించారు. కరటంపాడులో సర్పంచ్ పూనుగుంట రేవతితోకలిసి ఎండివో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 4931మంది పెన్షనర్లుండగా 4625 మందికి (94శాతం) పంపిణీ పూర్తయిందని, మిగతా వారికి సోమవారం పంపిణీ చేయిస్తామని ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు.

# రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డితో వైసీపీ సీనియర్ నేత పిండి సురేష్ భేటీ..

▶ రెండు మూడు రోజుల్లో తెలుగుదేశం పార్టీలో చేరిక

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో చేరేందుకు కోటంరెడ్డి సోదరులు గేట్లు తీయడంతో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్య నేతలు అందరూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో వరుసగా భేటీ అవుతున్నారు. నెల్లూరు కార్పొరేటర్‌గా నాలుగు సార్లు సుదీర్ఘకాలం సేవలందించిన పిండి సురేష్, ఆయన సతీమణి ప్రస్తుత కార్పొరేటర్ పిండి శాంతిశ్రీలు టీడీపీలో చేరనున్నారు. ఈ మేరకు మాజీ మేయర్ భానుశ్రీ తో కలిసి పిండి సురేష్ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో ఆదివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం పలు అంశాల మీద వారు మాట్లాడుకున్నారు.

# ఎస్ఐను కలిసిన జనసేన నాయకులు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఏ.సైదులును ఏఎస్ పేట మండల జనసేన పార్టీ కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా మర్యాదపూర్వకంగా కలిశారు అలాగే కావలి ఎడవల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు ఉప్పుగండ్ల శ్రీనివాసులు నాయుడు ఎస్ఐ సైదులును మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.

# పనుల్లో పసలేదు.. గుత్తేదారుకు బాధ్యత లేదు

- ఆఫ్రాన్ పనులపై ఆనం అసంతృప్తి
- చెప్పింది ఒకటి చేస్తున్నది మరొకటి
- సీఎంకు విన్నవించి నిర్ణయం తీసుకుంటాం
- అధికారుల తీరుపైన ఆగ్రహం





**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయం వద్ద జరుగుతున్న ఆఫ్రాన్ పనుల్లో పురోగతి, పసలేదని, అధికారులు, గుత్తేదారు తీరు అసంతృప్తిని కలిగిస్తోందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమశిల జలాశయానికి ఆదివారం మంత్రి విచ్చేశారు. ప్రాజెక్టు గేట్ల ముంగిట జరుగుతున్న ఆఫరాన్ పునర్నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.పనుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల నిర్వహణకై ఇచ్చిన గడువు మేరకు పురోగతి లేదని మండిపడ్డారు.నత్త నడకన నెమ్మదిగా సాగుతున్న కాంక్రీట్ పనులపై ఎందుకు అజమాయిషీ లేదని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు.మాస్ కాంక్రీట్ పనులకు ఇంత హడావిడి దేనికని స్థానిక బేల్దారులు ఇంతకంటే వేగంగా చేయగలరని అధికారులను సున్నితంగా మందలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో వరుసడి కరుణతో వర్షాలు కురుస్తున్నాయని ప్రాజెక్టులు జలకలతో నిండుకుండలా దర్శనమిస్తున్నాయన్నారు. ప్రస్తుతం వరదలు కొనసాగుతున్న నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రతి నిమిషం అధికారులతో టెలి కాన్ఫరెన్స్‌లు, సమీక్షలు జరుపుతూ సర్వత్ర అప్రమత్తంగా ఉంది అన్నారు. వరదలకు పంటలు దెబ్బతిన్నాయని, కొండ రాళ్లు గృహాలపై పడి మరణాలు సంభవించడం దురదృష్టకరం అన్నారు. ఇప్పటికే ముమ్మర సహాయక చర్యలు వరదల సంబంధించిన ప్రాంతాల్లో జరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారన్నారు. గడిచిన 50 సంవత్సరాల కాలంలో ఈ తరహా వరదలు సంభవించలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 9మంది వరదలకు మృతి చెందడం బాధాకరం అన్నారు. ఉత్తరాంధ్రలో వేలాది ఎకరాలు పంట నీట మునిగిందని, రొయ్యలు, చేపల చెరువులు తెగిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది అన్నారు. ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేస్తుందని, బాధితులకు అన్ని విధాల లాభం చేకూరేల చర్యలు ఉంటాయన్నారు. సోమశిల జలాశయంలో నీటి నిల్వ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇప్పటికే 37 టీఎంసీలు ఉండటం ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టు ఎగువ రాయలసీమ ప్రాంతంలోనూ వర్షాలు కురుస్తున్నాయని జిల్లా రైతాంగానికి ఈ పరిస్థితి భవిష్యత్తులో అనుకూలంగా ఉండనుంది అన్నారు. నెల్లూరు తిరుపతి జిల్లాలకు వరప్రసాదినిగా ఉన్న సోమశిల ప్రాజెక్టును అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. పెద్దలు చేసిన ఆరు దశాబ్దాల పోరాటంతో సోమశిల ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని, ఎన్టీ రామారావు చొరవతో జలాశయంలో 78 టీఎంసీలు నీటి నిల్వ చేసుకునేలా అవకాశం కలిగిందన్నారు. తాను గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉంటూ సోమశిల ప్రాజెక్టు అభివృద్ధికి ప్రయత్నాలు చేసిన ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపారు. గత ప్రభుత్వం దెబ్బతిన్న ఆఫ్రాన్ పనులకు 91కోట్లు కేటాయించారని చేసిన పనులకు బిల్లులు చెల్లించలేక పనులు ఆగిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇంకా 75కోట్ల రూపాయల పని ఉందని పనుల నిర్వహణ బిల్లుల మంజూరులో తమ ప్రభుత్వం గుత్తేదారుకు పక్కా హామీ ఇచ్చి ఉందన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి కాంట్రాక్టర్‌కు భరోసా ఇచ్చి ఉన్నారన్నారు. అయితే సదరు గుత్తేదారు ప్రభుత్వానికి ఇచ్చిన హామీ మేరకు పనులు చేపట్టలేక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నారని తెలిపారు. 45 రోజుల క్రితం రోజుకు 500 నుంచి 1000 క్యూబిక్ మీటర్ల మేర కాంక్రీట్ పనులు చేస్తానని చెప్పి కాంట్రాక్టర్ మాట తప్పారన్నారు. 41వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు జరగాల్సి ఉండగా నేటికీ కేవలం 2000 క్యూబిక్ మీటర్ల పని జరగడం గుత్తేదారి అలసత్వాన్ని బాధ్యత రాహిత్యాన్ని ప్రస్ఫుటం చేసిందన్నారు. వారి తీరు క్షేత్రస్థాయిలో గమనిస్తే పనులు హామీ మేరకు చేస్తారో లేదో అన్న అనుమానం కలుగుతోంది అన్నారు. పనులు సవ్యంగా జరిగే విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన రైతాంగ ప్రయోజనం దృష్ట్యా ఉపేక్షించేది లేదన్నారు. పనుల తీరుపై సోమవారం జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు అధికారులతో చర్చిస్తామన్నారు. అధిష్టానానికి కూడా పనుల పరిస్థితిని వివరించి ఓ మంచి నిర్ణయం వచ్చేలా చూస్తామన్నారు. డైవర్షన్ కెనాల్‌లో ప్రముఖంగా జరగాల్సి ఉన్న వాల్ నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయని నాలుగు వేల క్యూబిక్ మీటర్ల పని జరగాల్సి ఉందని తెలిపారు. అయితే ప్రస్తుత నీటి విడుదల నేపథ్యంలో పనుల నిర్వహణకు సాంకేతిక పర సమస్యలు అడ్డంకులు ఉన్నాయన్నారు.తమ ప్రభుత్వం కాంట్రాక్టర్లపై ఆధారపడదని ప్రాజెక్టుల భద్రత, రైతాంగ ప్రయోజనాలే ముఖ్యం అన్నారు. ఈ క్రమంలో ఏ కాంట్రాక్టర్ వచ్చిన వారి చేత సమగ్రంగా పనులు జరిగేలా చర్యలు ఉంటాయన్నారు. సోమవారం జిల్లా యంత్రాంగంతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓ కీలక నిర్ణయం తీసుకుంటామని సోమశిల ప్రాజెక్టు అభివృద్ధి తన ముందు ఉన్న ప్రధాన లక్ష్యమని మంత్రి ఆనం అన్నారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు, తెలుగు గంగ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అసాంఘిక, అశ్లీల అరాచక, అశాంతి పనులకు వ్యతిరేకంగా ఉద్యమం

- జమాతే ఇస్లామిక్ హిందూ సంస్థ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో జమాతే ఇస్లామిక్ హింద్ కావలి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పత్రికల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ.. సమాజంలో జరిగే అనైతిక, అసాంఘిక, అశ్లీల అరాచక, అశాంతి పనులకు వ్యతిరేకంగా నైతికతే నిజమైన స్వేచ్ఛ అనే నినాదంతో సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 30వ తేదీ వరకు ఒక ఉద్యమం నిర్వహిస్తుందని అది కావలి ప్రాంతంలో నిర్వహిస్తున్నట్లు జమాతే ఇస్లామిక్ ఇందు కావలి కన్వీనర్ ఫాతిమా మహమ్మద్ తెలిపారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అనైతిక, అసాంఘిక, అశ్లీల, అరాచక పనులకు వ్యతిరేకిస్తూ విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రజలకు సమాజానికి తెలియ జేయడమే నైతికత నిజమైన స్వేచ్ఛ అని తెలిపారు. ఈ ఉద్యమంకుల, మత, భాష, లింగ వర్గ భేదం లేకుండా అందరికీ ఈ సందేశాన్ని అవగాహన కార్యక్రమాల ద్వారా తెలియజేస్తామని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి, ప్రత్యేక కౌన్సిలింగ్ విద్యావేత్తలతో సమావేశాలు డోర్ టు డోర్ కార్యక్రమాలు పాంప్లెంట్ల ద్వారా గోడ పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేసి చైతన్యం పరుస్తామని తెలిపారు. అలాగే మహిళలపై అఘాయిత్యాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చిన కఠిన శిక్షలు లేకపోవడంతో ఈ ఘటన పునరావృతం అవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు కఠినమైన శిక్షలు అమలు చేసే చేస్తేనే సాంఘిక కార్యకలాపాల ను నిర్మించవచ్చని తెలిపారు.ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు మా సంస్థ ద్వారా చేసే ఈ కార్యక్రమానికి మహిళా మణులు స్వచ్ఛంద సంస్థలు మహిళా సంఘాలు కలిసి వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ కావలి కార్యవర్గ సభ్యులు నూర్జహాన్, షాహిన, హబీబా, ఇష్మత్, సమయ షకీలా, తదితరులు పాల్గొన్నారు.

## కోన కాలువలో చెత్తాచెదారం తొలగింపు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే కోనకాలువ, తొట్టి ప్రాంతంలో పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచన మేరకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీ నాయకులు శ్రమదానం నిర్వహించి తొలగించారు. తొట్టిలో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలను తొలగించి శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. అనంతరం కాలువ వెంట నీటి సరఫరాకు అడ్డంకిగా మారిన ఆకులు, చెత్తను తొలగించి నీటి సరఫరా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. తొట్టి, కోనకాలువను శుభ్రం చేయడం పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గూడూరు వెంకటేశ్వరరావు, రం కుజానీ, బాబు, మాబాషా, మట్ట రామయ్య, లక్ష్మయ్య, అర్షద్, ఖాన్సా, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓపీఎస్‌ను అమలు చేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని యూటీఎఫ్ నాయకులు గాజుల సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని అమలు చేసి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి తమ నివాసంలో ప్లకార్డులు చేతపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్ళు ఎమ్మెల్యే, ఎంపీటుగా పదవులు నిర్వహించే వారికి పెన్షన్ ఇవ్వడం. 35 ఏళ్లు ఉద్యోగం చేస్తే తమకు పెన్షన్ లేకపోవడం దారుణమన్నారు. సీపీఎస్, జీపీఎస్, యూపీఎస్ తమకు వద్దని, ఓపీఎస్ ముద్దన్నారు. మా నాన్నకు పెన్షన్ లేకుంటే.. నా జీవితమంతా టెన్షన్.. మా నాన్నకు పాత పెన్షన్ నా భవిష్యత్తుకు నో టెన్షన్ అంటూ పిల్లలు ప్లేకార్డులు ప్రదర్శించారు.

## దివంగత నేత వైయస్సార్ 15వ వర్ధంతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 9 గంటలకు నెల్లూరు నగరంలోని కెరెంట్ ఆఫీస్ సెంటర్ నందు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించే కార్యక్రమం అనంతరం మాగుంట లేఔట్‌లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో దివంగత నేత వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించే కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా మాజీ మంత్రి నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

# పవన్ కళ్యాణ్‌కి ప్రకృతి అంటే ప్రాణం : జనసేన నాయకులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మొక్కల పెంపకం పరిరక్షణ విషయంలో ఎంతో సంతోషం పడుతారు. జన్మదిన వేడుకల్లో భాగంగా 2వేల మొక్కలను పెంచి పరిరక్షించమని జనసేన తరపున కోరామని జనసేన సిటీ పర్యవేక్షకులు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ రెండవ రోజు జనసేనాని జన్మదిన వేడుకలు నెల్లూరు, దేశవ్యాప్తంగా జరుగుతున్న పవన్ కళ్యాణ్ జన్మదిన సేవా కార్యక్రమాల్లో మొక్కలు నాటవలసిందిగా మా నాయకులు నాగబాబు, నాదెండ్ల మనోహర్ వేములపాటి అజయ్ సూచనలతో నెల్లూరు సిటీ గాంధీ బొమ్మ వద్ద 2వేల దేశీయ జాతీయ మొక్కల పంచి పరిరక్షించమని జనసేన నాయకులు, వీర మహిళలు ప్రజలను కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రకృతిని ఆరాధించే గొప్ప వ్యక్తుల్లో అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఒకరు ఎన్నో దశాబ్దాలుగా మొక్కలను పెంచడం అంటే ఎంతో సంతోషం పలు సందర్భాల్లో పర్యావరణ పర్యావరణ పరిరక్షించాలని ఎన్నో సందర్భాల్లో తెలిపినారు భావితరాలు బాగుండాలంటే పర్యావరణ పరిరక్షణ ముఖ్యమని ఇష్టంగా అటవీశాఖని కూడా ఎంచుకున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఒకేసారి 13వేల మంది గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేశాం చేయడం వన మహోత్సవం పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం అభినందనీయం నిన్నటి రోజున వన మహోత్సవం పేరిట రాష్ట్రవ్యాప్తంగా జరిగిన వేడుకల్లో ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి రాష్ట్రంలో కోటి మొక్కల నాటే ప్రోగ్రాంను విజయవంతం చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో ఈరోజు 54 డివిజన్లోని ముఖ్య నాయకులతో ప్రతి డివిజన్లో 40 మొక్కల పంచి పరిరక్షించే చర్యలు తీసుకున్నాము. దేశ దేశవ్యాప్తంగా 30శాతం పచ్చదనాన్ని కలిగి ఉన్నా నెల్లూరులో 21 శాతం మాత్రమే పరిమితమైన మొక్కల పంపిణీని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని గుర్తు చేస్తూ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా 2000 మొక్కలను పంచడం జరిగింది. మరో రెండు రోజులు ఇదేవిధంగా జనసేనాని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, కార్యాలయం ఇన్చార్జి జమీర్, బోనబోయిన ప్రసాద్ యాదవ్,జనసేన నాయకులు శ్రీపతి రాము, సుధా మాధవ్ షఫీ, సందీప్, అనిల్, వీర మహిళా కోఆర్డినేటర్ కొలా విజయలక్ష్మి, లీగల్ సుభాషిని, నందిని, ప్రసన్న, రేణుక, జాను, కృష్ణవేణి తదితర నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పుట్టినరోజు సందర్భంగా పారిశుద్ధ్య పనులు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో గ్రామపంచాయతీలో ఎక్కడ కూడా కనీసం బ్లీచింగ్ కొట్టడం కానీ, కాలువలలో పూడిక తీయడం గాని చేసిన పరిస్థితి లేదు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో భాగంగా గ్రామ పంచాయతీ అన్నిట్లో కూడా అభివృద్ధి దిశగా మా అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా అనేక కార్యక్రమాలను స్వచ్ఛందంగా పార్టీ నుంచి కావచ్చు, అదేవిధంగా గ్రామాలలో అభివృద్ధి పనులు కావచ్చు వీటన్నిటిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలు ఆయన వంతు ఆయన కృషి చేస్తున్నారు. అందులో భాగంగా ఏదైతే క్లీన్ ఆంధ్ర – గ్రీన్ ఆంధ్ర కార్యక్రమాన్ని మా అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పొదలకూరు మండలంలో బ్లీచింగ్ కొట్టించి కాలువలను పరిశుభ్రంగా ఉంచడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వంలో కాలువలలో పూడిక తీయకపోవడం వల్ల దుర్వాసనతో వెదజల్లే. మాజీ మంత్రి కాకాణి ఏమో అభివృద్ధి మరిచి ఆయన తండ్రిగారి విగ్రహాలు పెట్టుకొన్న దానికి కాలయాపన చేశారే తప్ప పొదలకూరు మండల అభివృద్ధి పట్టించుకోలేదు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఆయన అభివృద్ధి చేసినటువంటి పరిస్థితి లేదు.

కాబట్టి ఏదైతే సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కాలువల్లో పూడిక తీతివేత పనులు, పొదలకూరు మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తాం. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమినేని వాణి భవాని నాయుడు, పొదలకూరు మండల నాయకులు మనోజ్, సంజు రాకేష్, మస్తానయ్య, రాజారెడ్డి, బిజెపి నాయకులు అయోధ్య రామయ్య, డి.పెంచలయ్య, సిహెచ్ సుబ్రహ్మణ్యం, ఆర్ ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి సీఐ సారు..

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ఆమంచర్ల పంచాయతీ పరిధిలోని మట్టెంపాడు గ్రామంలో ఆగస్టు 27 మంగళవారం యద్దల రమేష్ అనే సాధారణ కూలి నివాసం నందు ఇంటిలో ఎవరు లేని సమయంలో తూమాటి పెంచలయ్య, గురవయ్య అనే ఇద్దరు వ్యక్తులు,ఇంటిలోకి రహస్యంగా చొరబడి సుమారు 88 వేల రూపాయల గల నగదు, సామాగ్రి దొంగిలించారు. కొంతమంది వ్యక్తులు సమాచారంతో పెంచలయ్య, గురవయ్య పేర్లు వెలుగులోకి రావడం, వాళ్ల ను ఇద్దరినీ నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం, ఫిర్యాదు చేయడం జరిగింది. మీకు న్యాయం జరిగేలా చేస్తామని అక్కడి పోలీస్ సిబ్బంది చెప్పడమే కానీ ఫలితం లేకుండా పోయింది. అప్పగించిన ముద్దాయిలను విడిచివేయడమే కాకుండా, సాధారణ కూలి అని కూడా చూడకుండా పలుమార్లు తిప్పించడం చాలా దారుణం, కూలి తమకు జరిగిన అన్యాయం సీఐకు తెలిపేందుకు అనుమతి అడగగా, అక్కడ పోలీస్ సిబ్బంది సీఐ చాలా బిజీగా ఉన్నారు అంటూ కల్లబొల్లి మాటలు చెప్పి న్యాయం చేయకపోగా, 5 రోజుల సమయాన్ని వృధా చేశారని ఇకనైనా సీఐ స్పందించి న్యాయం చేయాలంటూ బాధితుడు మీడియా ముఖంగా కోరాడు. లేనియెడల జిల్లా ఎస్పీని కలిసి తమకు జరిగిన అన్యాయం వివరించి ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు.



## మూడవ రోజు జనసేనాని జన్మదిన వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం వద్ద జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ జన సైనికులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ.. జనసైనికులు సేవకు మారి పేరు పవన్ళకళ్యాణ్ పేరు మీద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం అన్ని దానాల్లో రక్తదానం గొప్పది ముఖ్యంగా శీతాకాలంలో రక్తం అవసరం ఎంతో ఉంది ఈ సమయంలో ఎటువంటి సమాజానికి మేలు జరుగుతుందని తెలిపారు దాదాపు 500 మంది జనసైనికులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం నాయకులు అబ్దుల్ అజీజ్ వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డితో జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి,రవి రిషి యాదవ్, వీర మహిళలు నందిని, రేణుకా, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆయాలకు పసుపు కుంకుమ, చీరలు పంపిణీ



**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని జై భారత్ హాస్పిటల్ నందు శనివారం శ్రావణమాసం నారీ సమ్మేళనం సందర్భంగా జై భారత్ హాస్పటల్ దయాలసిస్ యూనిట్ 22 మంది ఆయాలకు పసుపు కుంకుమలతో పాటు చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా వార్డ్ బాయ్స్‌కి 14 మందికి ఫ్యాంట్స్ షర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమం మెంటా రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పేదలకు వస్త్రదానం అన్న ప్రసాద వితరణ చేయడం వారికి సర్వసాధారణం ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ సెక్రెటరీ కందికట్ల రాజేశ్వరి, స్టేట్ మహిళా మోర్చా ఈసీ మెంబర్ గంట్టా విజయ్ శ్రీ, హరిత లాడ్జి అధినేత సుజాత, మిడతల లక్ష్మి, మెంట సునందినీ దేవి, మెంట వెంకట మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు ఘటనపై వాస్తవాలు నిగ్గుతేల్చాలి : ఏపీఎస్ నేత మహంత్‌రెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గుడ్లవల్లేరు కాలేజీలో జరిగిందని చెబుతున్న సంఘటనపై నిజాలు నిగ్గుతేల్చాలని ఆంధ్ర విద్యార్థిసంఘం ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ మహంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘటన నిజమైతే వెంటనే నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో చోటుచేసుకున్న ఘటనను ప్రభుత్వం నిశితంగా భావించాలని, సంపూర్ణంగా విచారణ, సమగ్ర దర్యాప్తు జరపాలని, వాస్తవమైతే నిందితులను శిక్షించాలని ఆయన కోరారు. అక్కడ ఏమీ జరగకుండా తప్పుడు ప్రచారమైతే ఆ ప్రచారం సాగించినవారిపై తగు చర్యలు తీసుకోవాలని కూడా మహంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, అనేక సంఘటనలు రుజువు చేస్తున్నాయన్నారు. చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. మహిళల రక్షణ విషయంలో ప్రభుత్వం కఠినతరంగా వ్యవహరించాలని, వారికి భరోసా కల్పించాలని మహంత్‌రెడ్డి కోరారు.

# బడ్జెట్ స్కూళ్ల సమస్యల పరిష్కారానికి ముందుంటా

- హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు అందించేందుకు కృషి
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
- అన్న క్యాంటీన్లకు లక్ష విరాళంగా అందజేసిన ఎన్ఆర్ పీఎస్ఏ



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్‌లోని బడ్జెట్ స్కూళ్ల సమస్యల పరిష్కారానికి తన వంతుగా ఎప్పుడూ ముందుంటానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ హెచ్ఎన్ఆర్ కళ్యాణమండపంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ స్కూళ్ల నిర్వహణలో నిర్వాహకులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్కూల్స్ యజమానులుగా, టీచర్లగా వ్యవహరిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు బడ్జెట్ స్కూల్స్ ద్వారా మెరుగైన విద్య అందుతుందన్నారు. నిబంధనలని మరో కారణంతో బడ్జెట్ స్కూల్స్ జోలికొస్తే తాము సహించేది లేదన్నారు. కరోనా కష్టకాలంలో ప్రైవేట్ స్కూల్స్ నిర్వాహకులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. నెల్లూరు రూరల్ సంబంధించి ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ నిర్వాహకులకు సంబంధించి హెల్త్ కార్డులు, ఇళ్ళ స్థలాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. నేటి విద్యార్థులకు కష్టపడి చదివించే వారి తల్లిదండ్రులే రియల్ హీరోలన్నారు. మాజీ మేయర్ భానుశ్రీ మాట్లాడుతూ.. లేకుండా విద్యార్థులకు విద్యను అందించాలని సూచించారు. ర్యాంకింగ్ సిస్టం లేకపోవడం వల్ల నేటి విద్యార్థులపై ఒత్తిడి తగ్గిందన్నారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఎన్ఆర్‌పీఎస్ఏ) కార్యవర్గ సభ్యులు షంషుద్దీన్, గౌరవ అధ్యక్షుడు ఆంగ్లోఫీల్ మల్లి ఖార్జునరెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాస సుబ్బయ్య, జనరల్ సెక్రెటరీ విజ్ఞాన్ సుధాకర్, ట్రెజరర్, వోవెల్ వేణు, ఉపాధ్యక్షులు సాయి చైతన్య, హరినాథ్, కెబీఆర్ భాస్కర్ రెడ్డి, సభ్యులు ప్రమీల, ఎయిమ్స్ మస్తాన్, ఎస్‌విఎస్ రెడ్డి బెవింగ్ టన్ భాస్కర్, షిర్డీ కృష్ణబాబా, అమీర్ జాన్ తదితరులు పాల్గొన్నారు.



విపత్తు నిర్వహణ నిపుణులుగా తయారయ్యేందుకు

## అవకాశాన్ని వినియోగించుకోండి : కలెక్టర్

నెల్లూరు, మేజర్‌న్యూస్ : జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి యంగ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రొఫెషనల్స్ ఫెలోషిప్ ప్రోగ్రామ్ (పీఎం వైడీఎంపీఎఫ్) నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు. విపత్తు నిర్వహణలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సు చేసిన 35 సంవత్సరాల లోపు వయసు గల వారికి ప్రత్యేకమైన అభ్యాసన కార్యక్రమాన్ని అందించటమే లక్ష్యంగా మూడు సంవత్సరాల కాలవ్యవధి ఉండే ఈ ప్రోగ్రాంను రూపొందించడం జరిగిందన్నారు. తద్వారా మరింత మంది విపత్తు నిర్వహణ నిపుణులను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. సంవత్సరానికి 400 మంది చొప్పున రెండు సంవత్సరాల్లో 800 మంది సమర్థులైన వారిని గుర్తించి విపత్తు నిర్వహణలో కొనసాగించేలా ఈ ఫెలోషిప్ ఉంటుందన్నారు. పూర్తిస్థాయి వివరాలతో కూడిన ప్రకటన త్వరలోనే ఎంప్లాయ్మెంట్ న్యూస్ వార పత్రికలో ప్రచురిస్తారన్నారు. కావున అర్హులైన వారు విపత్తు నిర్వహణ నిపుణులుగా తయారయ్యేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# పార్టీ ఫిరాయింపు అనైతికం

- తాను రాజకీయాల్లో ఉన్నంతవరకు జగన్ తోనే ప్రయాణం
- జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ : నమ్మిన నాయకుడుని, పార్టీని మోసం చేసి పార్టీ మారిన ఫిరాయింపుదారులను ఎన్నటికీ ప్రజలు క్షమించరని, అలాంటివారు విశ్వాస ఘాతుకులుగా చరిత్రలో నిలబడిపోతారని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు అనుభవించి, ప్రయోజనాలు పొందిన కొందరు వైసీపీకి ద్రోహం చేసి, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తమ స్వార్థ ప్రయోజనాలను చూసుకొని పార్టీ ఫిరాయింపు చేసిన నేపథ్యంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్పందించి స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వడం జరిగింది. ఈ మేరకు ఆదివారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో గెలవని వారిని గౌరవించి సామాజిక న్యాయంలో భాగంగా అణచి వేయబడుతున్న వర్గాల వారిని సైతం గుర్తించి రాజ్యసభ, శాసనమండలికి పంపితే, పదవులను అనుభవించిన వాళ్ళే పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మోసం చేస్తున్నారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సియం చంద్రబాబు హామీలను అమలు చేయలేక పార్టీ పిరాయింపులను ప్రోత్సహించి, డైవర్షన్ పాలిట్రిక్స్ చేస్తున్నారని జిల్లా పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. తల్లికి వందనం ఇప్పటి వరకు ఇవ్వలేదని, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ అని చెప్పి ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చెయ్యలేదని ఆయన వ్యాఖ్యానించారు. నమ్మక ద్రోహం చేసిన వారికి భవిష్యత్తు ఉండదనే విషయాన్నీ పార్టీ మారే వాళ్ళు గుర్తు పెట్టుకోవాలని ఈ సందర్భంగా పార్టీ ఫిరాయింపుదారులను ఉద్దేశించి జిల్లా పార్టీ అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. పెద్దలు బల్లి దుర్గా ప్రసాద్ ను టీడీపీ నిర్లక్ష్యం చేస్తే, 2019లో వైయస్ జగన్ టికెట్ ఇచ్చి ఎంపీగా గెలిపించుకున్నారని ఆయన మరణంతరం బల్లి కళ్యాణ్ చక్రవర్తికి ఎమ్మెల్సీ ఇచ్చారు. అలానే బీద మస్తాన్ రావును గౌరవించి పార్టీలో చేరగానే ఎంపీగా అవకాశం ఇచ్చారని, అయితే అధికారం కోసం నేడు వారు పార్టీ మారాలనుకోవడం దారుణమని జిల్లా పార్టీ అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యాఖ్యానించారు. టీడీపీ నిర్లక్ష్యం చేసిన వారిని జగన్ అక్కున చేర్చుకుని పదవులు ఇస్తే.. వాళ్లే ఇప్పుడు జగన్‌ని మోసం చేస్తున్నారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఏ ఉద్దేశ్యంతో వీరు పార్టీలు మారుతున్నారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి అన్నారు. తాను రాజకీయాల్లో ఉన్నంత కాలం నేను జగనతోనే ఉంటానని రాష్ట్ర గ్రాడ్యుయేట్స్ విభాగం అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.

## అనైతికతకు దూరంగా ఉండాలి



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : ఇతరుల హక్కులకు భంగం కలగకుండా నీతినియమాలు పాటిస్తూ 'అనైతికతకు – దూరంగా ఉండాలని జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఉదయగిరి అధ్యక్షురాలు అసియా సూచించారు. ఆదివారం స్థానిక దిలావర్ భావి వీధిలో గల మదరస్సాలో నైతికతే నిజమైన స్వేచ్ఛ అనే కార్యక్రమం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్యక్రమంలో భాగంగా ఈనెల 30వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం, మాదకద్రవ్యాల బానిసత్వం నుంచి, అశ్లీల, అసభ్యతతో ఉన్న వైబ్ సైట్ల నుంచి యువతను బయటకు తీసుకురావడమే ప్రధాన లక్ష్యమన్నారు. పాశ్చాత్య సం స్కృతుల నుంచి మన యువతను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందరి వద్దకు ఈ సందేశం అం దేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అల్సానియా, అమీరా, మహమ్మదీ, ఫర్వీన్, సాదియా, హినా తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన ముగ్గురు కార్పొరేటర్లు

- కలిసికట్టుగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపు



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్, 18వ డివిజన్ కార్పొరేటర్ తోటకూర అశోక్ కుమార్, 34వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఫామిధాలు ఆదివారం తెలుగుదేశం పార్టీల చేరారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంకా అనేకమంది వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు టీడీపీలో చేరేందుకు నేరుగా కొంతమంది, ఫోన్ల ద్వారా కొంతమంది అడుగుతున్నారని స్థానిక నాయకులతో మాట్లాడి వారి చేరికలకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. కష్టకాలంలో ఎవరైతే తెలుగుదేశం పార్టీకి పని చేశారో వారి ఆకాంక్షలకు, గౌరవం తగ్గకుండా తీసుకునే బాధ్యత తనదన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కార్పొరేటర్లు, 18 గ్రామాల సర్పంచ్‌లు, 12 ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీ గెలిచి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కానుకగా అందిస్తామన్నారు.

## గణపతి మండప నిర్వాహకులు తప్పకుండా సూచనలు పాటించాలి : జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

నెల్లూరు, మేజర్‌న్యూస్ : వినాయక చవితి సందర్భంగా గణపతి మండప నిర్వాహకులు తప్పకుండా సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గణపతి మండపాలకు అమర్చిన విద్యుత్ తీగలు ఎవ్వరూ అనవసరంగా ముట్టకుండా చూడవలెను. షార్ట్ సర్క్యూట్ కాకుండా వైరు కనెక్షన్ సరిగా అమర్చి ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకొనవలెను. ఎక్కువ వేడిని ఉత్పత్తి చేసే బల్బులు వాడకూడదు. పైన కవర్ లేని హాలోజన్, లాంప్లను వాడవద్దు. కనీసం ముగ్గురు వాలంటీర్లు రాత్రిపూట మండపములో నిద్రించాలి. మండపాల సమీపాన పందులు, కుక్కలు మొదలగు జంతువుల రాకుండ నిరోధించవలెను. మండపము స్టేజి క్రింద ఖాళీ స్థలమును చెక్కతో మూసి ఉంచవలెను. మండపం వద్ద టపాకాయలు గాని, అగ్నికి కారణమగు వస్తువులను గాని ఉండనివ్వరాదు. మండపం వద్ద జరుపు కార్యక్రమాలు రోడుపై పోవు వారికి అసౌకర్యం కలిగించకుండా చూసుకొనవలెను. ఒక వాలంటీర్ జనసమూహమును క్రమబద్దీకరించునట్లు మండప నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి.

## సింగిల్ విండో విధానంతో..

# గణేష్ ఉత్సవాల అనుమతులను సులభతరం

**జిల్లా ఎస్పీ కృష్ణకాంత్**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వినాయక ఉత్సవాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతులను మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి సింగిల్ విండో విధానంతో సులభతరం అవుతుందని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ.. ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ, పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర (ఎన్‌ఓసీ) పత్రం తీసుకోవలసి ఉండేది. దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించినది. జిల్లాలో గణేష్ ఉత్సవాలను నిర్వహించదలిచివారు ఈ సింగిల్ విండో విధానంలో '7995095800' అనే వాట్స్ యాప్ నంబర్ ద్వారా లేదా https://ganeshutsav.net అనే వెబ్‌సైట్‌లో వివరాలను పూర్తి చేసి, మీ సేవలో చలాన రుసుం చెల్లించి, అనుమతులు పొందాలని, అనుమతులను, క్యూఆర్ కోడ్ ను లేమినేషను చేసి, ఉత్సవాలను నిర్వహించే పందిరిలో తనిఖీలకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలి. గణేష్ ఉత్సవాల నిర్వహణకు అనుమతులు పొందగోరేవారు ముందుగా ఫోన్ నెంబర్ '7995095800' వాట్స్ ఆఫ్ కి హాయ్ అని టైప్ చేసిన తరువాత మీ యొక్క ఫోన్ చేసిన వారికి లింక్ వస్తుంది అని, లింక్ పై క్లిక్ చేసిన తరువాత మీకు ఓటీపీ వస్తుంది ఆ తరువాత అప్లికేషన్ కొరకు గూగుల్ ఫారం ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ ను పూర్తి చేసి సబ్మిట్ చేయాలి. అనంతరం మీకు పోలీస్ వారు వెర్ఫీ చేసిన అనంతరం సింగిల్ విండో పద్ధతి ప్రకారం పర్మిషన్ మంజూరు అవుతుంది. లేదా https://ganeshutsav.net అనే వెబ్‌సైట్‌లోని https://ganeshutsav.net/applicationStatus నందు గణేష్ మంటపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధి లోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మంటపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ఠ ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకి వెళు ్తంది. ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్ని మాపక శాఖ, విద్యుత్ శాఖల యొక్క సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మంటపం



ఏర్పాటు చేయు ప్రదేశాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ వాటిని పరిశీలించి వెంటనే నిరభ్యంతర (ఎన్‌ఓసీ) పత్రమును జారీ చేస్తారు. డౌన్‌లోడ్ చేసుకున్న'నో అబ్జక్షన్ సర్టిఫికేటు' (ఎన్‌ఓసీ), పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్ ను లేమినేషను చేసి, ఉత్సవ మండపంలో తనిఖీలు చేపట్టేందుకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలి. చేపట్టేందుకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలి.

## దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి ప్లీజ్..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం, మున్సిపల్ పరిధిలో దోమల నివారణకు సత్వరచర్యలు తీసుకొని పాలకులు పుణ్యం కట్టుకోవాలని సర్వత్రా కోరుతున్నారు. వర్షాకాలపు సీజన్‌లో కూడా పిడికెడు బ్లీచింగ్‌కు కానీ, కాసింత మలాథియాన్ పిచికారీకికానీ నోచుకోలేదు. ప్రస్థుతం వర్షం కురుస్తున్నందున దోమలు అధికమవుతున్నాయని, ఇప్పుటైనా చర్యలు తీసుకోవాలని జనాలు కోరుతున్నారు. దాదాపు ఏడాదిన్నర కాలంగా ఆత్మకూరు పట్టణంలో, మున్సిపల్ పరిధిలో బ్లీచింగ్ చల్లిన దాఖలాలు కానీ, దోమలనివారణకు మలాథియాన్ పిచికారి చేసిన దాఖలాలు లేనేలేవు. కనీసం వర్షాకాలంలోనైనా బ్లీచింగ్ చల్లగలరని, దోమల నివారణకు చర్యలు తీసుకోగలరని అందరూ ఆశించారు. కానీ పాలకులు, అధికారులు ఆయోచనే చేయలేదు. అధికారులు ఏంచేయగలరు, పాలకులు నిర్ణయించాలి, తీర్మానాలు చేయాలి, నిధులు సమకూర్చాలి అని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. ఏదేమైనా రెవిన్యూ డివిజన్‌కేంద్రం, మున్సిపల్ కేంద్రం, నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రమైన ఆత్మకూరులో ఏడాదిగా ఈదుస్థితి అత్యంత విచారకరం కాగా మరి పాలకులు ఏవిధంగా భావిస్తుంటారో అర్థం కావడం లేదు. వర్షాకాలం కాలువల్లో బురద పేరుకుపోతుండడం, పందులు స్వేరవిహారం చేస్తుండడం, దుర్గంధ భరితంగా ఉంటూ దోమలు విపరీతంగా పెచ్చుపెరిగి పోతూ జనాలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈదోమల బెడదతోనే తరచూ పట్టణంలో జ్వరాలు తీవ్రంగా సోకుతున్నాయి. అసలు పట్టణంలో మున్సిపాలనలో బ్లీచింగ్ చల్లకపోవడం, దోమలనివారణ మందును పిచికారీ చేయించకపోవడం అంటే అందరికీ ఆశ్చర్యకరంగా, విడ్డూరంగా ఉంటోంది. బ్లీచింగ్ కొనుగోలుకు రెండు, గత ఏడాది కౌన్సిల్ సమావేశంలో తీర్మానం కూడా చేశారు. కానీ ఇప్పటికి ఆబ్లీచింగ్ తెప్పించారోలేదో కానీ పట్టణంలో చల్లిన దాఖలాలు లేవు. అక్కడక్కడా పరిశీలిస్తే కొద్దినెలల క్రితం అక్కడక్కడా మొక్కుబడిగా బ్లీచింగ్ చల్లారని, ఒక్కరోజు దోమలనివారణ మందును పిచికారీ చేయించినట్లుగా ఉందని చెబుతుండగా అత్యధికంగా జనాలు ఆఊసే లేదంటున్నారు. మరి పాలకులకు ఎప్పటికి బుద్ధిపుడుతుందో చూడాల్సి ఉంది.

# వేళాంగణి మాత జన్మదిన మహోత్సవాలను విజయవంతం చేయండి

**నెల్లూరు / కొత్తకోడూరు, మేజర్‌న్యూస్ :** సముద్ర తీరాన వెలసి ఉన్న వేళాంగణి మాత జన్మదిన మహోత్సవాలను సెప్టెంబర్ 6 నుంచి 8 వరకు నిర్వహిస్తున్నామని వీటిని విజయవంతం చేయాలని బిషప్ ఎండి ప్రకాశం తెలిపారు. నెల్లూరు నగరంలోని సెంట్ క్యాడ్రల్ చర్చిలో ఆదివారం సాయంత్రం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది వేళాంగణి మాతను లక్షలాదిమంది దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులను అందుకుంటారన్నారు. ఏసుప్రభువు, వేళాంగణి మాత ఆశీర్వాదంతో ఎంతోమందికి మేళ్లు చేకూరాలని వారు తమ సాక్షాలను చెబుతారన్నారు. ఏడవ తేదీ ఉదయం ఆరాధన స్వస్థత ప్రార్ధనలు తోపాటు దివ్య బలిపూజ ఉంటుందన్నారు. 8వ తేదీ వేళాంగణి మాత జన్మదినం సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఫాదర్ లూకాస్ రాజ్ మాట్లాడుతూ వేళాంగణి మాత జన్మదిన మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక బస్సులను ఆర్టీసీ ఏర్పాటు చేసిందన్నారు. అలాగే భక్తులకు పెద్ద ఎత్తున భోజన వసతి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు ఈ మహోత్సవాల్లో పాల్గొవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ వైడీ హృదయ రాజ్, ఫాదర్ సావిమో, ఫాదర్ పాపారావు, లూయిస్ తదితరులు పాల్గొన్నారు



# ఆత్మకూరు డివిజన్‌లో రెవిన్యూ సమస్యలు కోకొల్లలు

**పరిష్కారంలో జాప్యం చేస్తున్న అధికారులు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఆత్మకూరు డివిజన్‌లో రెవిన్యూసమస్యలు అనాదిగా కోకొల్లలుగా ఉండగా వాటిని పరిష్కరించడంతో అధికారులు అంతులేని జాప్యం చేస్తూ బాధితుల మొర ఆలకించకూండా కాలయాపన చేయడం, గత ఐదేళ్ళలో కొందరైతే అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తుండడం, బాధితులు కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూరా తిరుగుతుండగా పరిష్కారంలేక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఒకరి పొలం మరొకరిపేరుతో ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు కావడం, ఒకరి పొలాన్ని మరొకరు ఆక్రమించుకోవడం, ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం, పట్టాపొలాలను ప్రభుత్వ అనాదీనంగా రికార్డులు తారుమారు చేసి ఇతర ప్రాంతాల వారికి పట్టాలివ్వడం తదితర విడ్డూరాలు ఎన్నెన్నో ఈ డివిజన్‌లో చోటుచేసుకోగా అప్పటి అధికారులు ఫిర్యాదులు స్వీకరించడం, తూతూమంత్రంగా విచారణలు జరుపడం, ఎలాంటి చర్యలు తీసుకొనకపోవడం, కొందరైతే కోర్టుకెక్కి సమస్యలు పరిష్కారం కాకుండా అంతులేని జాప్యం జరిగేలా, పెండింగ్‌లో ఉండేలా చేయడం సాగింది. మర్రిపాడు, ఏఎస్‌పేట, వింజమూరు మండలాల్లో ఇలాంటి ఘోరాలు అనేకం చోటుచేసుకోగా అప్పటి తహాశిల్దార్లు ముగ్గురు సస్పెండ్‌కు గురయ్యారు. వారైతే సస్పెండ్ అయ్యారేకానీ ఇక్కడి సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోలేదు. ఆత్మకూరు మండలంలో పలువురు రైతులకు చెందిన భూములు ఇతరులపేరుతో ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదుకాగా బాధితులు కాళ్ళరిగేలా కార్యాలయం చుట్టూరా తిరుగుతున్నా పరిష్కరం కావడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాభూములను కొందరు అధికారపార్టీ నాయకులు, రైతులు ఆక్రమించుకున్నా బాధిత పేదలు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహాశిల్దారుల చుట్టూ తిరుగుతూ తమ గోడు వెళ్ళబుచ్చాకుంటున్నా పట్టించుకోవడం లేదు. అదీగాక మండల స్థాయిలో సమస్య పరిష్కారం కావడంలేదని కొందరు ఎంతో ఆశతో జిల్లా కలెక్టరుకు అర్జీలివ్వడం, వారు తగు చర్యలు తీసుకోవాలంటూ ఆర్డీవోలకు, తహాశిల్దారులకు ఆ అర్జీలను పంపడం, కానీ మండలాల స్థాయిలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకొనకుండా కలెక్టర్లు మళ్ళీ ఆ విషయం గుర్తుపెట్టుకొని అడిగేది లేదుకదా అని భావిస్తూ అర్జీలను బుట్టదాఖలు చేస్తుండడం పరిపాటిగా మారింది. కొందరు విఆర్వోలే స్వయంనిర్ణయాధికార అధికారుల్లాగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కూడా అదికంగా ఉన్నాయి. మర్రిపాడు మండలం పొంగూరు రెవిన్యూ పరిధిలో ఒక పట్టాభూమిని రెవిన్యూ అధికారులు రికార్డు ట్యాంపరింగ్ చేసి ప్రభుత్వ అనాధీనంగా మార్చి అనంతసాగరం మండలంలో కొందరు అగ్రవర్ణాల భూస్వాములకు 8 పట్టాలిచ్చి పాస్‌బుక్‌లు కూడా మంజూరు చేయగా బాధితులు ఆర్డీవోకు ఫిర్యాదుచేయగా ఆ పట్టాలు బోగస్ అని తీర్పునిచ్చినా, జిల్లా జాయింట్‌కలెక్టర్ కూడా అదేమాదిరి తీర్పునిచ్చినా అక్రమపట్టాలు పొందినవారు హైకోర్టుకెక్కడంతో పెండింగ్‌లో పడింది. అనంతసాగరం మండలం లక్కరాజుపల్లిలో ఓ భూస్వామి ప్రభుత్వ భూములు, పేదల డిపారం పట్టా భూములు అక్రమంగా స్వాధీనం చేసుకొని కొందరు రైతుల సాగునీటి కాలువను పూడ్చివేయగా ఫిర్యాదుమేరకు అప్పటి ఆర్డీవో విచారణ జరిపినా ఎలాంటి చర్యలు తీసుకుంటా మౌనందాల్చారు. మర్రిపాడు మండలం ఏపిలగుంటలో అటవీభూములు, సిజెఎఫ్ఎస్ భూములు, ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించుకున్నారని గ్రామస్థులు అప్పట్లో ఫిర్యాదులు చేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వింజమూరు, ఏఎస్‌పేట మండలాల్లో భూస్వాములు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని, కొందరికి అప్పటి అధికారులు అక్రమంగా పట్టాలిచ్చారని ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు లేవు. అదీగాక అప్పట్లో మర్రిపాడు, ఏఎస్‌పేట మండలాల్లో తప్పిదాలున్న రికార్డులు మాయం చేయడం, అగ్నిప్రమాదం జరిగిందని చెప్పడం, మర్రిపాడు మండలంలో రికార్డులు తారుమారు చేశారని ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు లేకపోవడం కూడా గమనార్హం. ప్రభుత్వం స్పందన లాంటి ఎన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నా, బాధితులు ఉన్నతాధికారులకు అర్జీలిస్తున్నా, ఎస్‌సికమీషన్, మానవహక్కుల కమీషన్‌లాంటి సంస్థలకు ఫిర్యాదులు చేసినా ఫలితంలేకపోతుందని పలువురు వాపోతున్నారు. ఆత్మకూరు పట్టణ పరిసరాల్లో ఎందరెందరో స్థలాలు ఆక్రమిస్తున్నా అధికారులు విచారణలు జరుపుతున్నారే తప్ప ఎలాంటి చర్యలు మాత్రం లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం ల్యాండ్ ప్యూరిఫికేషన్, రీసర్వే లాంటి కార్యక్రమాలు ఏర్పాటుచేసినపుడు మాత్రం సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తూ ఆశపడుతున్నా అలాంటి పరిణామాలు కానరాకపోతుండడంతో బాధపనడుతూనే ఉన్నారు. ఈ డివిజన్‌లోని రెవిన్యూ సమస్యలను నిశితంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని, బాధితులకు సత్వర న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# మెట్ట ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

- ఆగిపోయిన పనులను పునరుద్ధిస్తా
- మర్రిపాడు ప్రజలకు మంత్రి ఆనం హామీ





**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలం ఎంతో వెనకబడి ఉందని ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారెడ్డి అన్నారు. మండలంలో ఆగిపోయిన పనులు పునరుద్ధరించడంతోపాటు మర్రిపాడు మండల ప్రజలకు హామీ ఇచ్చారు. ఆయన మర్రిపాడు మండలంలో ఆదివారం మంత్రి ఆనం సారథ్యంలో మెట్ట ప్రాంతంలో కొత్త పుంతలు తొక్కనున్న అభివృద్ధికార్యక్రమాలు. ఆదివారం కృష్ణాపురం గ్రామంలో రూ.2.65 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికృష్ణాపురంలో అటవీశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో భాగంగా మంత్రి, ఎంపీ మొక్కలు నాటారు. బ్రాహ్మణ పల్లిలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్లను మంత్రి, ఎంపీ ప్రారంభించారు. మంత్రి, ఎంపీ రాకతో మెట్ట ప్రాంతాల్లో అడుగడుగునా ప్రజలు 'ఆనందంఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. జిల్లాలోనే వెనుకబడిన మెట్ట ప్రాంతమన్నారు. రానున్న పదేళ్లలో నెల్లూరు జిల్లాకే తలమానికంగా మండలంఅభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామన్నారు- రెండు జాతీయ రహదారులతోపాటు మరో నూతన జాతీయ రహదారి, రైల్వే ప్రాజెక్టులు, సాగునీటి ప్రాజెక్టులతో మండలం ముఖచిత్రం మారనుందన్నారు. మండలానికి సోమశిల జలాలను అందించి ప్రతి ఎకరాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. సోమశిల జలాశయ ఆనం సంజీవరెడ్డి హై లెవెల్ కెనాల్ పనులు త్వరలో మొదలుకానున్నాయన్నారు. పడమటి నాయుడు పల్లి, పొంగూరు రిజర్వాయర్లను పూర్తి చేసి చెరువులకు నీళ్లు అందించి మండలానికి కూడా సాగునీరు, తాగునీరు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం సోమశిల జలాశయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సోమశిల భద్రతకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే సోమశిల జలాశయంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి సోమశిల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారు. రానున్న ఐదేళ్లలో ఆత్మకూరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను మొదలుపెట్టి పూర్తి చేయనున్నామన్నారు. కృష్ణాపురంలో ఆసుపత్రి నిర్మాణంతో మెట్టప్రాంత వాసులకు మెరుగైన వైద్య సేవలు, విశాలమైన ఆసుపత్రి నిర్మాణంతో పాటు భవిష్యత్తులో వైద్యులు, సిబ్బంది నివాసాల కోసం మూడు ఎకరాలు స్థలం కేటాయించాలని తహసీల్దార్‌ను మంత్రి ఆదేశించారు. భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచే బాధ్యతను తీసుకోవాలి. అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు మొక్కలు నాటాలి. గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనుల్లో స్థానిక నాయకులు, ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. సీనియర్ నాయకులు, అనుభవజ్ఞులైన ఆనం రామ నారా యణ రెడ్డి మంత్రిగా, ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఉండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు.గ్రామాల్లో ప్రజల తాగునీటి ఇబ్బందులు తీర్చాలనే లక్ష్యంతోనే సేవా భావంతో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నాం. 2017లోనే ఉదయగిరిలో ఆర్వో ప్లాంట్లను ప్రారంభించామని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున నిధులను విడుదల చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ఆసుపత్రిని నిర్మించేందుకు నిధులు మంజూరు చేయడం పట్ల సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


సూర్య www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811

## నేడు విద్యా సంస్థలకు సెలవు : కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సోమవారం నెల్లూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశం వున్న దృష్ట్యా నెల్లూరు జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కాలేజీలకు ప్రభుత్వ శెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.

## నేడు పాఠశాలలకు సెలవు : ఎంఈఓ



**సంగం, మేజర్‌న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు సోమవారం సెలవు దినంగా ప్రకటిం చినట్లు సంగం మండల విద్యాశాఖ అధికారి జానకిరామ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించి ఏ విద్యాసంస్థైనా పాఠశాల నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శివయ్యకు ఎస్ఐగా పదోన్నతి.!



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** పోలీసు స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కె.శివయ్యకు ఎస్ఐగా పదోన్నతి లభించింది. వివరాల మేరకు.. శ్రీ పొట్టిశ్రీ రాములు నెల్లూరు జిల్లాలో 24 మంది ఏఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతులు లభించాయి. ఈ మేరకు గుంటూరు రేంజ్ ఐజి నుంచి ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ సిబ్బంది యొక్క సంక్షేమం, శాఖాపరమైన సౌకర్యాల పరంగా పోలీస్ శాఖలో ఖాళీల ఆధారంగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఏఎస్ఐ శివయ్యకు ఎస్ఐగా పదోన్నతి లభించింది. ఎస్ఐగా పదోన్నతి పొందిన శివయ్యకు టీపీగూడూరు ఎస్ఐ వీరేంద్ర బాబు, సహచర పోలీసులు శుభా కాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## నేడు పాఠశాలలకు సెలవు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తుపాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు సోమవారం సెలవు దినంగా ప్రకటిం చినట్లు ఎంఈవో-2 తోట శ్రీనివాసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తాం : మంత్రి ఆనం



**సంగం, మేజర్‌న్యూస్ :** సనాతన హైందవ ధర్మం, వేద సంస్కృతి, ఆగమ శాస్త్రాలను కలగలిపి రాష్ట్రంలో ఆల యాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, హిందూ ధర్మ పరి రక్షణకు కృషి చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ, ధర్మ దాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. సంగం మండలం వంగల్లు గ్రామంలోని శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయ మహా కుంభాభిషేక పూజా కార్యక్రమాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రి, ఎంపీకి మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ అర్చకులు, స్థానిక నాయ కులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. వన మహో త్సవంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఎంతో పవిత్రమైన విశిష్టతగల భీమ లింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం, కుంభాభిషేక పూజల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమన్నారు. గ్రామస్తులు, దాతలు ఆలయాన్ని పునర్నిర్మిచుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో ఏడు పెద్ద ఆలయాలతో పాటు 6ఏ కేటగిరికి చెందిన 231 దేవాలయాల్లో ఆహ్లాదకర వాతావరణం, భక్తి భావం ఉట్టిపడేలా అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఆలయాల్లో రుచికరమైన, నాణ్యమైన ప్రసాదం భక్తులకు అందిస్తామని, ప్రసాదం తయారీలో ఏ గ్రేడ్ పదార్థాలని వినియోగించేలా ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 5400 ఆలయాలకు ధూప దీప నైవేద్యం స్కీం ద్వారా ఇచ్చే రూ.5వేలను ఈ నెల నుంచే రూ 10,000 అందజేస్తున్నామని, రూ 50 వేలకు పైగా ఆదాయం కలిగిన ఆలయాల్లో అర్చకులకు ఇచ్చే 10వేలను రూ.15వేలుగా ఈనెల నుంచే అందజేయనున్నట్లు మంత్రి చెప్పారు. టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నూతన ఆలయాలకు ఇచ్చే 10 లక్షలు ఆర్థిక సహాయాన్ని 20 నుంచి 25 లక్షలు లోపు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా దేవాదాయ శాఖ పనిచేస్తుందని మంత్రి ఆనం స్పష్టం చేశారు. అనంతరం నెల్లూరు పార్లమెంటు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ఆలయాల్లో ఇలాంటి ఉత్సవాలు, ఆలయాల అభివృద్ధి అనే విషయాలను అసలు చూడలేదన్నారు. తొలిసారిగా సంగం మండలం వంగల్లు గ్రామంలో కుంభాభిషేక పూజల్లో పాల్గొనడం మనసుకు చాలా సంతృప్తిగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆలయాలన్నీ సరికొత్త శోభను సంతరించుకోనున్నాయని చెప్పారు. ఆలయాలు బాగుంటే భగవంతుని ఆశీస్సులతో అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లుతుందని ఎంపీ వేమిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో మధులత, డిఎఫ్ఓ చంద్రశేఖర్, తాసిల్దార్ సోమ్లా నాయక్, ఆలయ చైర్మన్ రఘురామయ్య, ఎండోమెంట్ ఇన్స్‌ఫెక్టర్ చైతన్య, దాతలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.